RNI-TELTEL/2017/72695

5 జూలై 2023

# శుభ తెలంగాణ

బుధవారం | మేడ్చల్

సంపుటి : 6, సంచిక :120

ఎడిటర్: ఎన్ సీ శేఖర్

వెల: 4 రూ/.

Website: www.subhatelangana.in


Published From Medchal, Circulated at Jagtial, Jangaon, Jayashankar, Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri, Bhuvanagiri.


## బండి సంజయ్‌ను తప్పించడంతో అభిమాని సూసైడ్?.. లేఖ రాసి మరీ..



**హైదరాబాద్(శుభ తెలంగాణ):** బీజేపీ ఎంపీ, తెలంగాణ మాజీ అధ్యక్షుడు బండి సంజయ్?ని అధ్యక్ష పదవి నుంచి తొలగించడాన్ని జీర్ణించుకోలేక తన అభిమాని ఆత్మహత్యాయత్నం చేసుకున్నాడు. ఈ ఘటన ఖమ్మం జిల్లాలో ఇవ్వాల (మంగళవారం) రాత్రి జరిగింది. ఖమ్మం అర్బన్ బీజేపీ ఉపాధ్యక్షుడు గజ్జెల శ్రీనివాస్? ఈ ఘాతుకానికి పాల్పడ్డాడు.బండి సంజయ్?ని బాధ్యతల నుంచి తప్పించడాన్ని తట్టుకోలేక పోతున్నా అని ఓ లేఖ కూడా రాసి ఆత్మహత్యా యత్నానికి పాల్పడ్డాడు. దీంతో అతడిని ఖమ్మంలోనొ ఓ ప్రైవేటు ఆస్పత్రికి తరలించి ? చికిత్స అందిస్తున్నారు. ఈ ఘటనపై పోలీసులు ఆరా తీస్తున్నట్టు తెలుస్తోంది.

వివరాలు 2లో..



## జీహెచ్ఎంసీ కొత్త కమిషనర్‌గా రొనాల్డ్ రోస్

- ప్రస్తుతం ఆర్థిక శాఖ కార్యదర్శిగా ఉన్న రొనాల్డ్ రోస్
- అదనపు ప్రధాన ఎన్నికల అధికారిగా ప్రస్తుత జీహెచ్ఎంసీ కమిషనర్ లోకేశ్ కుమార్
- ఎక్సైజ్ శాఖ కమిషనర్ గా ముషారఫ్ అలీ

**హైదరాబాద్(శుభ తెలంగాణ):** గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొ రేషన్ (జీహెచ్ఎంసీ)కు కొత్త కమిషనర్ ను ప్రభుత్వం నియమిం చింది. ప్రస్తుతం ఆర్థిక శాఖ కార్యదర్శిగా ఉన్న రొనాల్డ్

వివరాలు 2లో..

## యూనిఫాం సివిల్ కోడ్ తీసుకువచ్చే సమయం వచ్చింది..



**హైదరాబాద్(శుభ తెలంగాణ):** ఉపరాష్ట్రప తి జగ్‌దీప్ ధన్కర్ యూనిఫాం సివిల్ కోడ్( యూసీసీ) అమలుపై కీలక వ్యాఖ్యలు చేశారు. యూసీసీని తీసుకువచ్చే సమయం

వివరాలు 2లో..

# బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా కిషన్‌రెడ్డి



### రాష్ట్ర అధ్యక్షబాధ్యతల నుంచి తప్పుకొన్న సంజయ్



వివరాలు 2లో..

### ఐదు రాష్ట్రాల కొత్త అధ్యక్షులు వీళ్లే...

- బీజేపీ రాజస్థాన్ అధ్యక్షుడిగా గజేంద్ర సింగ్ షెకావత్
- బీజేపీ ఏపీ అధ్యక్షురాలిగా పురంధేశ్వరి
- తెలంగాణ అధ్యక్షుడిగా కిషన్ రెడ్డి.
- పంజాబ్ అధ్యక్షుడిగా సునీల్ జక్కర్
- జార్ఖండ్ అధ్యక్షుడిగా బాబులాల్ మరాండి

ఐదు రాష్ట్రాలకు కొత్త అధ్యక్షులను నియమించిన బీజేపీ

జేపీ నడ్డాతో భేటీ అనంతరం నిర్ణయం

ఏపీ బీజేపీ అధ్యక్షురాలిగా పురందేశ్వరి

రాష్ట్ర ఎన్నికల నిర్వహణ కమిటీ చైర్మన్ గా ఈటల

కేంద్ర మంత్రి వర్గంలోకి బండి సంజయ్?



## అల్లూరి అమరత్వం అజరామరం

- దేశ స్వాతంత్య్రం, స్వయం పాలన కోసం అల్లూరి చేసిన త్యాగం గొప్పదని కితాబు
- హైదరాబాద్ లో సీతారామరాజు 125వ జయంతి ఉత్సవాల ముగింపు కార్యక్రమం
- హాజరుకానున్న రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

**హైదరాబాద్(శుభ తెలంగాణ):** అల్లూరి సీతారామరాజు 125వ జయంతి ఉత్సవాల ముగింపు కార్యక్రమం ఈ రోజు హైదరాబాద్‌లోని గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో జరగనుంది. సాయంత్రం జరిగే కార్యక్రమానికి భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. కేంద్ర పర్యాటక శాఖ మంత్రి కిషన్ రెడ్డి, తెలంగాణ గవర్నర్ తమిళిసై, సీఎం కేసీఆర్ కూడా పాల్గొననున్నారు. ఈ సందర్భంగా దేశం కోసం అల్లూరి చేసిన త్యాగాన్ని సీఎం కేసీఆర్ స్మరించుకొన్నారు. దేశ స్వాతంత్ర్యం కోసం, స్వయం పాలన కోసం

వివరాలు 2లో..

## త్వరలో గ్రూప్4 ఫలితాలు?

### అధికారుల కసరత్తు.. ఎన్నికల షెడ్యూల్‌లోపే పోస్టుల భర్తీకి చాన్స్

### నిరుద్యోగుల్లో సానుకూల వైఖరి కోసం సర్కారు యత్నం




**హైదరాబాద్(శుభ తెలంగాణ):** త్వరలోనే గ్రూప్4 పరీక్ష ఫలితాలను విడుదల చేసేందుకు అధికారులు కసరత్తులు చేస్తున్నారు. అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ వెలువడే నాటికి ఉద్యోగాల భర్తీ ప్రక్రియను పూర్తి చేయాలని భావిస్తున్నారు. సుమారు 8 వేలకు పైగా

వివరాలు 2లో..

## కొన్ని అధ్యాయాలు ముగింపు దశకు రాకముందే ముగిసిపోతాయి



- తెలంగాణ బీజేపీ చీఫ్ పదవి నుంచి బండి సంజయ్ తొలగింపు
- నూతన బీజేపీ చీఫ్ గా కిషన్ రెడ్డి
- భావోద్వేగ ప్రకటన చేసిన బండి సంజయ్
- ఎవరినైనా బాధించి ఉంటే క్షమించాలన్న బీజేపీ ఎంపీ
- కార్యకర్తలకు హేట్సాఫ్ అంటూ ప్రకటన
- కరీంనగర్ ఓటర్లకు ఎప్పటికీ రుణపడి ఉంటానని వెల్లడి

వివరాలు 2లో..

## మహారాష్ట్రలో ఘోర రోడ్డు ప్రమాదం..

# 10 మంది మృతి

### మహారాష్ట్రలోని ధులే జిల్లాలో ప్రమాదం

### ట్రక్కు బ్రేక్‌లు ఫెయిల్ కావడంతో నియంత్రణ కోల్పోయిన డ్రైవర్

### బైక్స్, కారు, కంటైనర్ పైకి దూసుకెళ్లిన ట్రక్కు



**హైదరాబాద్(శుభ తెలంగాణ):** మహారాష్ట్రలోని ధులే జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. ముంబైకి 300 కిలోమీటర్ల దూరంలో ఉన్న ధులే జిల్లాలోని పలస్నేర్ గ్రామ సమీపంలో గల ముంబై–ఆగ్రా జాతీయ రహదారిపై ఉదయం

వివరాలు 2లో..

## నిర్భయంగా పోరాడాలి





- బలహీనుల పక్షాన నిలబడాలి.. ఇదే అల్లూరి సీతారామరాజు జీవిత సందేశం
- అల్లూరి 125వ జయంతి ముగింపు ఉత్సవాల్లో
- రాష్ట్రపతి ద్రౌపది ముర్ము వ్యాఖ్యలు
- మన్యం వీరుడి గురించి మాట్లాడడం అదృష్టం
- అచ్చతెలుగులో కొనియాడిన గవర్నర్ తమిళిసై
- గడ్డిపరకల్లాంటి అడవి బిడ్డలను గడ్డపారలుగా
- చాలాకాలం తర్వాత ఒకే వేదికపై సీఎం, గవర్నర్

**హైదరాబాద్(శుభ తెలంగాణ):** బలహీనవర్గాల పక్షాన నిర్భయంగా పోరాడడమే అల్లూరి సీతారామరాజు జీవన సందేశమని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము కొనియాడారు. ఆ మన్యం వీరుడి ఆదర్శాలను, సందేశాన్ని పాటించడమే మనం ఆయనకిచ్చే నిజమైన నివాళి అని ఆమె అభిప్రాయపడ్డారు. సమాజ, దేశ శ్రేయస్సు కోసం అల్లూరి ఆశయాలను నెరవేరుస్తామంటూ అందరం ప్రతినబూనుదామని రాష్ట్రపతి పిలుపునిచ్చారు. రాజధాని హైదరాబాద్‌లోని జీఎంసీ బాలయోగి మైదానంలో.. క్షత్రియసేవా సమితి

వివరాలు 2లో..

## పరువు నష్టం కేసులో రాహుల్ గాంధీకి ఊరట



- 2019లో మోదీ ఇంటి పేరుపై కాంగ్రెస్ అగ్రనేత ఘాటు విమర్శలు
- పరువు నష్టం కేసులో వ్యక్తిగతంగా హాజరు కావాలని రాంచీ కోర్టు ఆదేశాలు
- హైకోర్టులో అప్పీల్ చేసిన రాహుల్ గాంధీ
- వ్యక్తిగత హాజరు నుండి రాహుల్ గాంధీకి మినహాయింపును ఇచ్చిన హైకోర్టు

**హైదరాబాద్(శుభ తెలంగాణ):** జార్ఖండ్ హైకోర్టులో కాంగ్రెస్ అగ్రనేత, మాజీ ఎంపీ రాహుల్ గాంధీకి ఊరట లభించింది. పరువు నష్టం కేసులో దాఖలైన పిటిషన్ హైకోర్టు విచారణ జరిపింది. రాహుల్‌పై చర్యలు తీసుకోకుండా ఆదేశాలు జారీ చేసింది. ఈ పిటిషన్‌పై హైకోర్టు ఆగస్టు 16న విచారణ చేపట్టనున్నది. 2019లో కర్ణాటక కోలార్‌లో జరిగిన బహిరంగ సభలో రాహుల్ గాంధీ ప్రధానిని ఉద్దేశించి 'మోదీ' ఇంటి పేరుపై వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన విషయం

వివరాలు 2లో..

## మళ్లీ ఎన్డీయేలోకి నితీష్ కుమార్..?

### వరస భేటీలతో ఊహాగానాలు..



**హైదరాబాద్(శుభ తెలంగాణ):** విపక్షాల ఐక్యతను బీహార్ సీఎం నితీష్ వదిలేస్తున్నారా.. మళ్లీ బీజేపీ నేతృత్వంలోని ఎన్డీయే కూటమిలోకి మళ్లీ చేరబోతున్నారా..? అనే అనుమానాలు కలుగుతున్నాయి. జేడీయూ నేత, బీహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్ వరసగా భేటీలు చూస్తే కొత్త ఊహాగానాలు తెరపైకి వస్తున్నాయి. తాజాగా ఆయన రాజ్యసభ డిప్యూటీ స్పీకర్ హరివంశ్‌తో భేటీ అయ్యారు. ఆర్జేడీ, కాంగ్రెస్ పార్టీలతో పొత్తు, జేడీయూలో చీలక గురించి భయపడుతున్నారా..? అనే రూమర్స్ తెరపైకి వచ్చాయి.

వివరాలు 2లో..

శుభ తెలంగాణ
RNI-TELTEL/2017/72695
ఉన్నది ఉన్నట్టుగా రాసే తెలుగు దినపత్రిక
బుధవారం | మేడ్చల్
5 జూలై 2023
www.subhatelangana.in



# బీజేపీ రాష్ట్ర అధ్యక్షునిగా కిషన్‌రెడ్డి

2024 ఎన్నికల వేళ బీజేపీ హైకమాండ్ కీలక నిర్ణయం తీసుకుంది. కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో అనూహ్య ఓటమి తర్వాత అలర్ట్ అయిన బీజేపీ ఐదు రాష్ట్రాలకు కొత్త అధ్యక్షులను నియమించింది. బీజేపీ తెలంగాణ అధ్యక్షుడిగా ఉన్న బండి సంజయ్ ను తొలగించి కేంద్ర మంత్రిగా ఉన్న కిషన్ రెడ్డిని నియమించింది. మరో వైపు ఎన్నికల నిర్వహణ కమిటీ ఛైర్మన్ గా ఈటల రాజేందర్ నియమితులయ్యారు. అలాగే బీజేపీ ఏపీ అధ్యక్షుడిగా ఉన్న సోమువీర్రాజును తొలగించి.. అనూహ్యంగా పురంధేశ్వరిని అధ్యక్షురాలిగా నియమించింది బీజేపీ హైకమాండ్. ఏపీ మాజీ సీఎం కిరణ్ కుమార్ రెడ్డిని బీజేపీ నేషనల్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ గా ఎంపిక చేసింది.

బండి సంజయ్ రాజీనామా.. కొత్త అధ్యక్షునిగా కిషన్ రెడ్డి

తెలంగాణ బీజేపీలో కీలక పరిణామం చోటుచేసుకుంది. బీజేపీ రాష్ట్ర అధ్యక్ష పదవికి బండి సంజయ్ రాజీనామా చేశారు. ఢిల్లీలో నడ్డాతో ముగిసిన భేటీ అనంతరం సంజయ్ అధ్యక్ష పదవికి రాజీనామా చేశారు. అధ్యక్ష పదవికి సంబంధించిన మార్పులను బండి సంజయ్ కు వివరించారు జేపీ నడ్డా. తెలంగాణ బీజేపీ కొత్త అధ్యక్షుడిగా ప్రస్తుత కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిని నియమించారు. బండి సంజయ్ సేవలను కేంద్రంలో వినియోగించుకోనున్నారు పార్టీ పెద్దలు. తెలంగాణతో పాటుగా పలు రాష్ట్రాల అధ్యక్షులను బీజేపీ అధిష్టానం మార్చింది. ఏపీలో సోము వీర్రాజును తొలిగించి ఆయన స్థానంలో మాజీ మంత్రి పురంధేశ్వరిని నియమించింది హైకమాండ్.

**ఈటలకు కీలక పదవి అప్పగించిన బీజేపీ హైకమాండ్**

బీజేపీ జాతీయ నాయకత్వం ఇవాళ పలు రాష్ట్రాల అధ్యక్షులను మార్చి, కొత్త నాయకుల పేర్లను ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో, తెలంగాణ బీజేపీ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ కు పార్టీ హైకమాండ్ ఓ కీలక పదవి అప్పగించింది. ఈటలను బీజేపీ రాష్ట్ర ఎన్నికల నిర్వహణ కమిటీ ఛైర్మన్ గా నియమించింది. ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసింది. హుజూరాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ ఇప్పటివరకు పార్టీ చేరికల కమిటీ ఛైర్మన్ గా ఉన్నారు. ఇటీవల ఆయన పార్టీ మారుతున్నారంటూ ప్రచారం జరిగింది. అయితే, తాను బీజేపీకి ఎప్పటికీ విధేయుడిగానే ఉంటానని, ఓ కార్యకర్తగా కష్టపడి పనిచేస్తానని, ఎప్పటికీ మోదీనే నా నాయకుడు అని ఈటల స్వయంగా ఓ ప్రకటన విడుదల చేశారు. ఈ ప్రకటన బీజేపీ అధినాయకత్వాన్ని మెప్పించిందని తాజా నియామకం ద్వారా స్పష్టమవుతోంది. బీజేపీ తెలంగాణ అధ్యక్షుడిగా కేంద్రమంత్రి కిషన్ రెడ్డి, ఏపీ బీజేపీ అధ్యక్షురాలిగా పురందేశ్వరిని నియమించిన బీజేపీ అగ్రనాయకత్వం... మరికొన్ని రాష్ట్రాలకు కూడా కొత్త చీఫ్ లను ప్రకటించింది. ఝార?ండ్ బీజేపీ అధ్యక్షుడిగా బాబూలాల్ మరాండీ, పంజాబ్ బీజేపీ అధ్యక్షుడిగా సునీల్ జకడ్, రాజస్థాన్ బీజేపీ చీఫ్ గా గజేంద్ర సింగ్ షెకావత్ లను నియమించింది. ఝార?ండ్ కు ఇప్పటివరకు దీపక్ ప్రకాశ్ బీజేపీ స్టేట్ చీఫ్ గా వ్యవహరించగా, పంజాబ్ కు అశ్వని కుమార్ శర్మ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా బాధ్యతలు నిర్వర్తించారు.

2024 ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని బీజేపీ అధినాయకత్వం ఈ మార్పులు చేసినట్టు తెలుస్తోంది. త్వరలో మరికొన్ని రాష్ట్రాలకు కూడా కొత్త అధ్యక్షులను ప్రకటించే అవకాశాలున్నాయి.

# నిర్భయంగా పోరాడాలి

- మొదటి పేజి తరువాయి

ఏపీ, తెలంగాణ శాఖలు, కేంద్ర సాంస్కృతిక, పర్యాటకశాఖ కలిసి ఘనంగా నిర్వహించిన అల్లూరి 125వ జయంతి ఉత్సవాలకు ముర్ము ముఖ్య అతిథిగా హాజరయ్యారు. తెలంగాణ గవర్నర్ తమిళిసై సౌందర్‌రాజన్, సీఎం కేసీఆర్, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. 'అందరికీ నా హృదయపూర్వక ధన్యవాదాలు' అంటూ తన ప్రసంగాన్ని తెలుగులో ప్రారంభించిన రాష్ట్రపతి.. దేశమంతా ఆజాదీకా అమృత్ మహోత్సవాలు జరుపుకొంటున్న తరుణంలో ఇది కీలకమైన కార్యక్రమం అని పేర్కొన్నారు. అన్యాయానికి వ్యతిరేకంగా పోరాడి కేవలం 27 ఏళ్ల వయసులో ప్రాణాలు బలిదానం చేసిన అల్లూరి సీతారామరాజు ఎప్పటికీ దేశ ప్రజల మనసులో అమరుడిగా నిలిచిపోతారన్నారు. ఈ ఉత్సవాల సందర్భంగా అల్లూరి జన్మస్థలం వద్ద చేపడుతున్న నిర్మాణాలు, ఇక్కడ చేపట్టిన స్వాతంత్ర సమరయోధుల మ్యూజియం త్వరగా పూర్తికావాలని ఆకాంక్షించారు. ఆ మహాయోధుడి చరిత్ర గురించి ఈ తరానికి మరింత అవగాహన కల్పించాలని చరిత్రకారులకు, విద్యావేత్తలకు విజ్ఞప్తి చేశారు. భీమవరంలో ఏర్పాటు చేసిన అల్లూరి స్మృతివనాన్ని హైదరాబాద్ నుంచే ఆమె వర్చువల్‌గా ప్రారంభించారు. అల్లూరి 125వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించిన క్షత్రియ సేవాసమితిని మెచ్చుకున్నారు. భీమవరంలో 30 అడుగుల అల్లూరి కాంస్య విగ్రహాన్ని బహూకరించిన పారిశ్రామికవేత్త అల్లూరి సీతారామరాజును రాష్ట్రపతి సత్కరించారు. 'తెలుగువీర లేవరా.. దీక్షబూని సాగరా' అంటూ అల్లూరి రగిల్చిన స్ఫూర్తి ఆధారంగా తెలుగుజాతి ఎదగాలని ఆకాంక్షించారు. ఇక.. మన్యం వీరుడు, సామాజిక న్యాయంపై బలమైన విశ్వాసం ఉన్న అల్లూరి సీతారామరాజుకు నివాళులర్పించే అవకాశం రావడం చాలా గొప్ప అదృష్టంగా భావిస్తున్నానని గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ అన్నారు. అల్లూరి వంటి స్వాతంత్ర్య సమరయోధులను స్మరించుకున్నప్పుడే ప్రజాస్వామ్యం విలువ, గొప్పదనం తెలుస్తాయని ఆమె పేర్కొన్నారు. అల్లూరిని స్ఫూర్తిగా తీసుకుని గిరిజనుల అభివృద్ధికి కృషిచేస్తున్న ప్రభుత్వాలను ఆమె అభినందించారు. ఆదివాసుల అభివృద్ధి కోసం కృషిచేస్తామంటూ అందరం ప్రతిజ్ఞ చేద్దామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి హాజరైన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, సీఎం కేసీఆర్, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డికి గౌరవంగా నమస్కరిస్తూ ఆమె ప్రసంగం ప్రారంభించినప్పుడు.. తొలిపలుకులు మాత్రమే తెలుగులో ఉంటాయని అందరూ భావించారు. కానీ.. నాలుగున్నర నిమిషాలపాటు సాగిన ఆమె ప్రసంగం ఆసాంతం తెలుగులోనే ఉండడం విశేషం. చివర్లో.. "బ్రిటిషవారికి వ్యతిరేకంగా పోరాడిన యోధుడి స్మరణలో ఆద్యంతం తెలుగులోనే మాట్లాడాను. ఏమైనా తప్పులుంటే క్షమించండి" అని ఆమె ప్రసంగం ముగించగానే కరతాళధ్వనులు మిన్నుముట్టాయి.

**గాంధీ సైతం మెచ్చుకున్నారు..**

అన్నెంపున్నెం ఎరుగని మన్యం బిడ్డల కన్నీరు తుడిచి.. గడ్డిపరకలాంటి వారిని గడ్డపారలుగా మార్చిన మహాయోధుడు అల్లూరి సీతారామరాజు అని ఈ కార్యక్రమంలో పాల్గొన్న సీఎం కేసీఆర్ అన్నారు. భరతమాత గర్వించదగ్గ ఉత్తమ తనయుడు, నిర్మలభక్తుడు, నిజమైన యోగిపుంగవుడు అల్లూరి అని ఆయన కొనియాడారు. "పరిత్రాణాయ సాధునాం వినాశాయ చ దుష్కృతామ్ ధర్మసంస్థాపనార్థాయ సంభవామి యుగే యుగే" అని భగవద్గీతలో కృష్ణ పరమాత్మ చెప్పినట్లుగా.. బ్రిటీష బానిస బంధాల్లో చిక్కుకుని భారత జాతి నలిగిపోతున్న వేళ విప్లవ జ్యోతియై అవతరించిన వీరయోధుడు అల్లూరి సీతారామరాజు అని ప్రశంసించారు. అట్టడుగు వర్గాలమీద దాడి జరిగినప్పుడు అల్లూరి లాంటి కొందరు వీరులు ఉద్భవించి వారికి శాంతిని కలుగజేస్తారని పేర్కొన్నారు. చాలా చిన్న వయస్సులో అల్లూరి సీతారామరాజుకి ప్రాణత్యాగం చేసేంత గొప్ప ప్రేరణ కలిగిందని.. ప్రజల బాధలు చూడలేక యుద్ధరంగంలో దూకి 27 ఏళ్ల వయస్సులోనే రవి అస్తమించని బ్రిటీషు సామ్రాజ్యాన్ని గడగడలాడించి.. భగత్ సింగ్, సుభాష్ చంద్రబోస్, ఆజాద్ చంద్రశేఖర్ వంటి యోధుల సరసన తెలుగుజాతిని నిలిపిన ఘనత అల్లూరిదని అన్నారు. అల్లూరి పోరాట చైతన్యాన్ని, దేశభక్తిని కొత్తతరానికి ఈ జయంతి ఉత్సవాలు ఘనంగా చాటిచెప్పాయన్నారు. ఆహింసను ప్రవచించిన మహాత్మగాంధీ సైతం అల్లూరిని ప్రశంసించారని గుర్తు చేశారు. అమృతమహోత్సవ్‌లో అల్లూరి సీతారామరాజుని చేర్చి ఆ మహానుభావుడికి తగిన గౌరవం కల్పించిందని కేంద్రప్రభుత్వాన్ని, కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డిని సీఎం కేసీఆర్ అభినందించారు. ఇక.. కొందరు చరిత్రకు సజీవ సాక్ష్యాలుగా నిలిస్తే మరికొందరు సరికొత్త చరిత్రను ఆవిష్కరిస్తారని.. అలా సరికొత్త చరిత్రను లిఖించిన, పోరాటపటిమను ఆవిష్కరించిన మహనీయుల్లో ఒకరు మన అల్లూరి సీతారామరాజు అని కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి అన్నారు. స్వాతంత్ర్యం కోసం తెల్లవారికి కంటిమీద కునుకు లేకుండా చేసిన వారిలో ఒకరైన సుభాష్ చంద్రబోసకు దీటుగా మన తెలుగునేల పై సత్తా చాటిన గండరగండడు, విల్లంబులు చేబూని ఆంగ్లేయులను గడగడలాడించిన అగ్గిరవ్వ, మన్యం వీరుడు అల్లూరి అని ఆయన కొనియాడారు. 27 ఏళ్లే జీవించినా దేశ చరిత్రపై చెరిగిపోలేని ముద్ర వేసిన విప్లవాగ్ని అల్లూరి అని ప్రశంసించారు. అల్లూరి 125వ జయంతి ఉత్సవ ప్రారంభ సభకు ప్రధాని, ముగింపు సభకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము హాజరవడం తెలుగు జాతికి చెందిన స్వాతంత్ర్య సమరయోధులపైన వారికి ఉన్న గౌరవానికి నిదర్శనమని పేర్కొన్నారు. కాగా.. అల్లూరి జయంతి ఉత్సవాలను ఏడాది పొడవునా నిర్వహించడానికి కేంద్రంతోపాటు, రెండు తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలూ తమకు ఎంతగానో సహకరించాయని క్షత్రియ సేవా సమితి అధ్యక్షుడు పేడిచర్ల నాగరాజు అన్నారు.

# త్వరలో గ్రూప్4 ఫలితాలు?

- మొదటి పేజి తరువాయి

ఉన్న గ్రూప్4 పోస్టులను భర్తీ చేయడం ద్వారా ప్రభుత్వంపై నిరుద్యోగుల్లో సానుకూల వైఖరి ఏర్పడటానికి అవకాశం ఉంటుందని అంచనా వేస్తున్నారు. ఈ క్రమంలో అతిత్వరలో గ్రూప్4 ఫలితాలను వెల్లడించాలని టీఎస్‌పీఎస్సీ అధికారులు భావిస్తున్నారు. రాష్ట్రంలో సుమారు 8,180 గ్రూప్4 పోస్టుల భర్తీ కోసం ఈ నెల 1న పరీక్ష నిర్వహించారు. ఈ ఉద్యోగాల కోసం 9,51,205 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకోగా, దాదాపు 80% మంది పరీక్ష రాశారు. ఫలితాల విడుదలలో భాగంగా ఆయా అభ్యర్థులు సాధించే మార్కులను ప్రకటించనున్నారు. ఈ మార్కుల ఆధారంగా జిల్లాలు, జోన్ల వారీగా పోస్టులకు అభ్యర్థులను ఎంపిక చేస్తారు. ప్రస్తుత నోటిఫికేషన్‌లో సుమారు 99 శాఖలకు సంబంధించిన పోస్టులు ఉన్నాయి. ఇందులో జిల్లా, జోనల్ స్థాయి ఉద్యోగాలు ఉన్నాయి. వీటిలో ఏ పోస్టుకు ఏ అభ్యర్థి పోటీ పడుతున్నారనే విషయాన్ని వెబ్ ఆప్షన్ల ద్వారా నిర్ధారించనున్నారు. ఫలితాలు వెల్లడించిన తర్వాత వెబ్ ఆప్షన్లకు అవకాశం ఇవ్వనున్నారు. అనంతరం ఆయా పోస్టులకు పోటీ పడే అభ్యర్థులను మెరిట్ ప్రకారం ఎంపిక చేయనున్నారు. తర్వాత సర్టిఫికెట్ల వెరిఫికేషన్ పూర్తిచేసి, తుది జాబితాను ప్రకటిస్తారు. ఈ ప్రక్రియ ముగియడానికి ఫలితాల ప్రకటన తర్వాత నెల నుంచి 2 నెలల సమయం పట్టే అవకాశముంది. ఎన్నికల షెడ్యూల్ నవంబరు లేదా డిసెంబరులో విడుదలయ్యే చాన్స్ ఉందని అంచనా వేస్తున్నారు. ఆ లోపు గ్రూప్4 పోస్టుల భర్తీ ప్రక్రియను పూర్తి చేసే అవకాశం ఉంది.

## కొన్ని అధ్యాయాలు ముగింపు దశకు

# రాకముందే ముగిసిపోతాయి

**హైదరాబాద్** :తెలంగాణ బీజేపీ చీఫ్ పదవి నుంచి బండి సంజయ్ ను తప్పించిన బీజేపీ అధిష్ఠానం, ఆయన స్థానంలో కేంద్రమంత్రి కిషన్ రెడ్డికి బాధ్యతలు అప్పగించడం తెలిసిందే. పార్టీ అగ్రనాయకత్వం నిర్ణయంపై బండి సంజయ్ ఓ ప్రకటన విడుదల చేశారు. తాజా పరిణామాల పట్ల ఆయన భావోద్వేగాలకు లోనైనట్టు ప్రకటన ద్వారా తెలుస్తోంది. తెలంగాణ బీజేపీ అధ్యక్ష పదవికి అధికారికంగా వీడ్కోలు పలుకుతున్నానని తెలిపారు. మన జీవితంలోని కొన్ని అధ్యాయాలు ముగింపు దశకు రాకముందే ముగిసిపోతుంటాయి అని బండి సంజయ్ స్పందించారు. తన పదవీకాలంలో పొరబాటున ఎవరినైనా బాధించి ఉంటే, తనను క్షమించాలని, వారి ఆశీస్సులు అందించాలని కోరారు. తన పదవీకాలంలో విచారించదగ్గ ఘటనలేవీ లేకపోవడం సంతోషదాయకమని, అందరూ కూడా మర్చిపోలేని మధురానుభూతులు అందించారని పేర్కొన్నారు. అరెస్టుల సమయంలో, దాడులకు గురైన సమయంలో, ఉల్లాసంగా ఉన్నప్పుడు కూడా వెన్నంటి నిలిచారని ధన్యవాదాలు తెలిపారు. కేసీఆర్ పాలనకు వ్యతిరేకంగా తన పోరాటంలో కార్యకర్తల పాత్ర ఎనలేనిదని, వారికి హేట్సాఫ్ చెబుతున్నానని వెల్లడించారు. అరెస్ట్ లకు, దాడులకు భయపడకుండా, నిబద్ధతతో పనిచేశారని కొనియాడారు. వాన లేదు, ఎండా లేదు... కార్యకర్తలు అన్ని వేళలా తనకు తోడుగా ఉన్నారని బండి సంజయ్ పేర్కొన్నారు. "నేను ఎప్పటికీ కార్యకర్తల్లో ఒకడినే, ఇకపైనా కార్యకర్తగానే ఉంటా. తెలంగాణ కొత్త బీజేపీ చీఫ్ కిషన్ రెడ్డి నాయకత్వంలో పార్టీ అభ్యున్నతి కోసం నవ్యోత్సాహంతో కృషి చేస్తాను" అని తన ప్రకటనలో పేర్కొన్నారు. తనలాంటి సాధారణ కార్యకర్తకు పెద్ద అవకాశం ఇచ్చారంటూ ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా, బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా, పార్టీ అగ్రనేతలు బీఎల్ సంతోష్, శివప్రకాశ్, సునీల్ బన్సల్, పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి అర్వింద్ మీనన్, తెలంగాణ బీజేపీ వ్యవహారాల ఇన్చార్జి తరుణ్ చుగ్ లకు కృతజ్ఞతలు తెలిపారు. బీజేపీ తెలంగాణ అధ్యక్షుడిగా పనిచేసిన సమయంలో మద్దతు ఇచ్చి, ప్రేమాభిమానాలు ప్రదర్శించిన కార్యకర్తలకు, ప్రోత్సహించిన బీజేపీ కేంద్ర నాయకత్వానికి, తెలంగాణ బీజేపీ నేతలకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపుకుంటున్నానని వివరించారు. ప్రజాసంగ్రామ యాత్రలో మనస్ఫూర్తిగా స్వాగతించిన తెలంగాణ ప్రజలకు ధన్యవాదాలు తెలుపుకుంటున్నానని పేర్కొన్నారు. ముఖ్యంగా, తాను ఈ స్థాయిలో ఉండడానికి కారణమైన కరీంనగర్ ఓటర్లకు, కార్యకర్తలకు ఎప్పటికీ రుణపడి ఉంటానని బండి సంజయ్ వివరించారు.

## బీద రవిచంద్ర యాదవ్ ను పరామర్శించిన ఉమ్మడి ప్రకాశం జిల్లా టీడీపీ నేతలు



నెల్లూరు పట్టణంలో తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర యాదవ్ ని ఉమ్మడి ప్రకాశం జిల్లా టీడీపీ నేతలు పరామర్శించారు. ఇటీవల కాలికి గాయం కావటంతో చికిత్స అనంతరం ఇంటిలో విశ్రాంతి తీసుకుంటున్న రవిచంద్ర ని గిద్దలూరు టీడీపీ ఇంచార్జ్ ముత్తుముల అశోక్ రెడ్డి, అద్దంకి శాసనసభ్యులు గొట్టిపాటి రవికుమార్, రాష్ట్ర ఉపాధ్యక్షులు దామచర్ల జనార్దన్ రావు, పర్చూరు శాసనసభ్యులు ఏలూరి సాంబశివరావు కొండెపి శాసనసభ్యులు డోలా బాల వీరాంజనేయ స్వామి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, దామచర్ల సత్య, ఒంగోలు పార్లమెంట్ అధ్యక్షులు నూకసాని బాలాజీ, కనిగిరి టీడీపీ ఇంచార్జ్ ముక్కు ఉగ్ర నరసింహరెడ్డి, చీరాల టీడీపీ ఇంచార్జ్ యమ్. యమ్. కొండయ్య, సంతనూతలపాడు టీడీపీ ఇంచార్జ్ బి.ఎన్. విజయ్ కుమార్, యర్రగొండపాలెం టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు, కందుకూరు టీడీపీ ఇంచార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు, తదితరులు పరామర్శించి, వారి ఆరోగ్య పరిస్థితిని గురించి అడిగి తెలుసుకున్నారు.

## మహారాష్ట్రలో ఘోర రోడ్డు ప్రమాదం.. 10 మంది మృతి

- మొదటి పేజి తరువాయి

10.45 గంటలకు ఈ ప్రమాదం జరిగిందని పోలీసులు తెలిపారు. ఓ ట్రక్కు బ్రేకులు ఫెయిల్ కావడంతో డ్రైవర్ నియంత్రణ కోల్పోయాడని, దీంతో ఆ ట్రక్కు బీభత్సం సృష్టించిందని తెలిపారు. రెండు మోటార్ సైకిల్స్, ఒక కారు, మరో కంటైనర్ ను ట్రక్ ఢీకొట్టింది. ఆ తర్వాత జాతీయ రహదారిలోని బస్టాప్ సమీపంలో గల హోటల్‌లోకి దూసుకెళ్లి బోల్తా పడింది. ఈ ఘటనలో 10 మంది మృత్యువాత పడ్డారని, ఇరవై మందికి పైగా గాయపడ్డారని పోలీసులు తెలిపారు. ఈ ట్రక్కు మధ్యప్రదేశ్ నుండి ధులే వైపు వెళ్తోంది. బస్టాప్‌లో బస్సు కోసం వేచి చూస్తున్న కొంతమంది కూడా ఈ ప్రమాద బాధితుల్లో ఉన్నారు. విషయం తెలియగానే పోలీసులు ఘటనాస్థలికి చేరుకొని, క్షతగాత్రులను శిర్పూర్, ధులేలోని ఆసుపత్రులకు తరలించారు.

## పరువు నష్టం కేసులో రాహుల్ గాంధీకి ఊరట

- మొదటి పేజి తరువాయి

తెలిసిందే. ఆ తర్వాత పలు రాష్ట్రాల్లో రాహుల్ గాంధీకి వ్యతిరేకంగా పరువు నష్టం కేసులు నమోదయ్యాయి. జార?ండ్‌లో నమోదైన కేసు విచారణ సందర్భంగా రాహుల్‌కు హైకోర్టు మధ్యంతర ఉపశమనం ఇచ్చింది.

జస్టిస్ సంజయ్ కుమార్ ద్వివేది బెంచ్ పిటిషన్‌పై విచారణ జరిపింది. విచారణ సందర్భంగా అన్ని పక్షాల వాదనలు విన్న కోర్టు, సమాధానం ఇవ్వాలని పిటిషనర్ ప్రదీప్ మోడీని ఆదేశించింది. అదే సమయంలో రాహుల్ గాంధీకి ఊరటనిస్తూ తదుపరి విచారణ వరకు ఎలాంటి చర్యలు తీసుకోకుండా ఆదేశాలు జారీ చేసింది. రాంచీలో రాహుల్ గాంధీపై బిజెపి నేత ప్రదీప్ మోదీ పరువునష్టం కేసు వేశారు. పరువు నష్టం కేసులో సూరత్ కోర్టు తీర్పు నేపథ్యంలో రాహుల్ గాంధీ పార్లమెంట్ సభ్యత్వం కోల్పోయిన విషయం తెలిసిందే. రాహుల్ గాంధీ పరువు నష్టం కేసు పాట్నాలో కూడా కొనసాగుతోంది.

## మళ్లీ ఎన్డీయేలోకి నితీష్ కుమార్..?

- మొదటి పేజి తరువాయి

గతేడాది ఆగస్టులో బీజేపీతో పొత్తు తెంచుకుని, ఆర్జేడీ–కాంగ్రెస్ సహాయంతో మరోసారి బీహార్ సీఎంగా బాధ్యతలు చేపట్టారు నితీష్ కుమార్. అయితే ఆ సమయంలో రాజ్యసభ డిప్యూటీ స్పీకర్ గా హరివంశ్ ఉన్నారు. అప్పటి నుంచి హరివంశ్ తో సీఎం నితీష్ కుమార్ ఎప్పుడూ భేటీ కాలేదు. కానీ తాజాగా ఈ రోజు ఆయనతో సమావేశం అవ్వడం ప్రాధాన్యతను సంతరించుకుంది. బీజేపీతో పొత్తు తెంచుకున్న సమయంలో హరివంశ్ ను స్పీకర్ పదవి నుంచి తొలగించేందుక ఇటు బీజేపీ కానీ.. అటు జేడీయూ కానీ ఎలాంటి ప్రయత్నం చేయలేదు. నితీష్ కుమార్ బీజేపీతో టచ్ లో ఉండేందుకే హరివంశ్ ను అలాగే ఉంచారనే వాదనలు కూడా ఉన్నాయి.

ఇదిలా ఉంటే గత ఐదు రోజులుగా నితీష్ కుమార్ తన పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలతో వరసగా భేటీ నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో మంగళవారం ఉదయం హరివంశ్ తో సమావేశమయ్యారు. నిజానికి తెలుస్తున్న సమాచారం ప్రకారం.. 2019 ఎన్నికల్లో జేడీయూ ఎంపీలు, ఆర్జేడీ, కాంగ్రెస్ అభ్యర్థులపై విజయం సాధించారు. మళ్లీ వారితోనే పొత్తు పెట్టుకోవడంతో వారంతా ఆగ్రహం వ్యక్తం చేస్తున్నట్లు తెలుస్తోంది. గెలుపొందిన జేడీయూ ఎంపీలకు 2024 ఎన్నికల్లో టికెట్లు నిరాకరిస్తారనే ప్రచారం జరుగుతోంది. దీంతో వారంతా భయపడుతున్నట్లు సమాచారం. ఇటీవల పాట్నా వేదికగా నితీష్ కుమార్ విపక్షాల సమావేశం నిర్వహించారు. 2024 లోక్ సభ ఎన్నికల్లో బీజేపీని, ప్రధాని మోడీని ఎదుర్కొనేందుకు విపక్షాలు ఐక్యంగా పోరాటం చేయాలని హాజరైన అన్ని పార్టీలు తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేశాయి. తర్వాత సమావేశం బెంగళూర్ వేదికగా విపక్షాల సమావేశం జరగాల్సి ఉంది.

## జీహెచ్ఎంసీ కొత్త కమిషనర్‌గా రొనాల్డ్ రోస్

- మొదటి పేజి తరువాయి

రోస్‌ను జీహెచ్ఎంసీ కమిషనర్ గా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ప్రస్తుత జీహెచ్ఎంసీ కమిషనర్ లోకేశ్ కుమార్ ను రాష్ట్ర అదనపు ప్రధాన ఎన్నికల అధికారిగా ఈసీ నియమించింది. కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాలకు అనుగుణంగా లోకేశ్ కుమార్ ను బదలీ చేసిన ప్రభుత్వం... ఆయన స్థానంలో బల్దియా బాధ్యతలను రొనాల్డ్ రోస్ కు అప్పగించింది. ఎక్సైజ్ శాఖ కమిషనర్ గా ఉన్న సర్ఫరాజ్ అహ్మద్ ను రాష్ట్ర సంయుక్త ప్రధాన ఎన్నికల అధికారిగా ఈసీ నియమించింది. వెయిటింగ్ లో ఉన్న ముషారఫ్ అలీని ఎక్సైజ్ శాఖ సంచాలకులుగా నియమించింది. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశారు.

## యూనిఫాం సివిల్ కోడ్ తీసుకువచ్చే సమయం వచ్చింది..

- మొదటి పేజి తరువాయి

వచ్చిందని ఆయన మంగళవారం అన్నారు. ఎలాంటి ఆలస్యం చేయకుండా యూసీసీని తీసుకురావాలని అన్నారు. ఐఐటీ గౌహతి 25వ కాన్వొకేషన్ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. రాజ్యాంగ నిర్మాతల ఆశయాలకు అనుగుణంగా దేశం అంతటా యూసీసీని ప్రవేశపెట్టే సమయం ఆసన్నమైందని అన్నారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 44 దేశవ్యాప్తంగా పౌరులందరికీ ఒకే సివిల్ కోడ్ ఉండాలని సూచిస్తుందన్నారు. గత వారం ప్రధాని నరేంద్రమోడీ భోపాల్ లో జరిగిన ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ.. దేశం రెండు చట్టాలపై నడవదని అన్నారు. రాజ్యాంగం కూడా ప్రజలందరికి సమానహక్కుల గురించి చెబుతుందని, యూసీసీ అమలుకు సుప్రీంకోర్టు కూడా మద్దతు తెలిపిందని ప్రధాని గుర్తు చేశారు. కొన్ని రాజకీయ పార్టీలు ఓటు బ్యాంకు రాజకీయాల కోసం యూసీసీపై దుష్ప్రచారం చేస్తూ ప్రజల్ని రెచ్చగొడుతున్నాయని అన్నారు. యూసీసీ అమలుకు ఇప్పటికే శివసేన(ఉద్ధవ్) పార్టీతో పాటు ఆప్ వంటి రాజకీయ పార్టీలు మద్దతు తెలిపాయి. మరోవైపు ముస్లిం సంఘాలు మాత్రం యూసీసీని వ్యతిరేకిస్తున్నాయి. జూలై 3వ వారంలో ప్రారంభమయ్యే పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో యూసీసీ బిల్లును తీసుకురావడానికి కేంద్రం కసరత్తు చేస్తోంది.

# అల్లూరి అమరత్వం అజరామరం

- మొదటి పేజి తరువాయి

తన ప్రాణాలను పణంగా పెట్టి బ్రిటిష్ పాలకులతో పోరాడిన అల్లూరి సీతారామరాజు త్యాగం గొప్పదని, స్వాతంత్ర్యోద్యమ చరిత్రలో వారి అమరత్వం అజరామరమని పేర్కొన్నారు. గిరిజనుల హకుల సాధన కోసం నాటి బ్రిటిష్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా అల్లూరి ప్రదర్శించిన అసమాన ధైర్యసాహసాలు, పోరాట స్ఫూర్తి చిరస్మరణీయమని చెప్పారు. సీతారామరాజు వంటి వీరుల స్ఫూర్తితో ఎందరో దేశ పౌరులు నాటి స్వాతంత్ర్యోద్యమంలో పాల్గొన్నారని తెలిపారు. భారత రాష్ట్రపతి పాల్గొంటున్న, చారిత్రక సందర్భమైన అల్లూరి సీతారామరాజు 125వ జయంతి ఉత్సవాల ముగింపు కార్యక్రమాన్ని తెలంగాణ గడ్డమీద హైదరాబాద్‌లో నిర్వహించుకోవడం గొప్ప విషయమని పేర్కొన్నారు. ప్రజల కోసం పోరాడే త్యాగధనుల జీవితాలు విశ్వజనీనమైన స్ఫూర్తిని పంచుతాయన్నారు. అల్లూరి త్యాగాలను స్మరించుకొంటూ రేపటి తరాలు ముందుకు సాగాలని సీఎం కేసీఆర్ పిలుపునిచ్చారు.

# నిరాధార ఆరోపణలు చేస్తే ఖబర్దార్...



ఎల్బీనగర్ వర్కింగ్ జర్నలిస్టుల జేఏసీ...

**ఎల్బీనగర్,శుభ తెలంగాణ :** ఎల్బీనగర్ వర్కింగ్ జర్నలిస్టుల జేఏసీపై నిరాధార ఆరోపణలు చేస్తూ.. దుష్ప్రచారం చేయడంపై ఎల్బీనగర్ వర్కింగ్ జర్నలిస్టుల జేఏసీ ప్రతినిధులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు మంగళవారం ఎల్బీనగర్ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ ప్రతినిధులపై ఎల్బీనగర్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా జేఏసీ చైర్మన్ వీ.ఎన్. రాజు మాట్లాడుతూ.. గతం రెండు నెలలుగా ఎల్బీనగర్ వర్కింగ్ జర్నలిస్టుల జేఏసీ జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాల కోసం పోరాటం చేస్తుందన్నారు. పోరాటం చేయడం కంటే ముందే మే 19 వ తేదీన స్థానికంగా పని చేస్తున్న జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు కేటాయించాలని స్థానిక ఎమ్మెల్యే సుధీర్ రెడ్డికి జేఏసీ వినతిపత్రం అందజేసిందని గుర్తు చేశారు. కొంత మందికే ఇళ్ల స్థలాలు కేటాయించడం సాధ్యమవుతుందని ఎమ్మెల్యే చెప్పడంతో అప్పటివరకు జేఏసీలో ఉన్న ఓ పది మంది స్వార్థ బుద్ధితో వేరుపడి అసోసియేషన్ గా ఏర్పడ్డారని వివరించారు. ఎల్బీనగర్ వర్కింగ్ జర్నలిస్టుల జేఏసీ నిస్వార్థంగా స్థానికంగా ఉండే జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాల ఇవ్వాలని డిమాండ్ చేస్తూ వివిధ రూపాల్లో పోరాటం చేస్తుందని తెలిపారు. కానీ అసోసియేషన్ గా ఏర్పడిన జర్నలిస్టుల బృందం స్వార్థ బుద్ధితో ఎమ్మెల్యే కు తొత్తుగా మారి ఎల్బీనగర్ వర్కింగ్ జర్నలిస్టు జేఏసీ పై అసోసియేషన్ ప్రతినిధులు దుష్ప్రచారం చేస్తూ బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. లక్షలాది రూపాయలు వసూలు చేస్తున్నారంటూ నిరోధార ఆరోపణలు చేస్తూ ప్రజలను, ప్రజా ప్రతినిధులను, అధికారులను తప్పుదోవ పట్టించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఎల్బీనగర్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయడం జరిగిందని తెలిపారు. జేఏసీ ఫిర్యాదును స్వీకరించిన సిఐ అంజిరెడ్డి విచారణ జరిపి అసోసియేషన్ ప్రతినిధులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చినట్లు వెల్లడించారు.

# రైతులకు విత్తనాలు పంపిణి చేసిన ఏఈఓ వెంకటేశం



**శుభ తెలంగాణ :**రైతులకు ప్రభుత్వం పంపిణీ చేస్తున్న సబ్సిడీ విత్తనాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఏఈఓ వెంకటేశం సూచించారు. జాతీయ ఆహార భద్రత మిషన్ లో భాగంగా వచ్చినటువంటి మినికిట్స్ మినుములు (%+దీ+%-1),కందులు(%ూ=+%-176) రకాల విత్తనాలను కంగ్టి మండల పరిధిలోని రాంతిర్త్ క్లస్టర్ లో మంగళవారం రైతులకు పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఏ ఈ ఓ వెంకటేశం మాట్లాడుతూ, రైతులు తొందరగపడి విత్తనాలు నాటుకోవద్దని, మండలం వర్షలు చాలా తక్కువ పడ్డాయాని, కొన్ని రోజులు అధికంగా వర్ష్యాలు కురిసే అవకాశం ఉందని, విత్తనాలు నాటుకోవచ్చని రైతులకు సూచనలు ఇచ్చారు సబ్సిడీ విత్తనాలు వ్యవసాయం సాగు చేస్తున్న అర్హులైన ప్రతి ఒక్క రైతుకు ఈ సబ్సిడీ విత్తనాలను అందజేయడం జరుగుతుందని చెప్పారు.ఈ కార్యక్రమంలో , ఎఈవో వెంకటేశం రైతులు పాల్గొన్నారు.

# జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశంలో పలు సమస్యలపై మాట్లాడిన జడ్పిటిసి మర్రి నిత్య నిరంజన్ రెడ్డి



**ఇబ్రహీంపట్నం, శుభ తెలంగాణ :**రంగారెడ్డి జిల్లా పరిషత్ చైర్ పర్సన్ అనితా హరినాథ్ రెడ్డి అధ్యక్షతన జిల్లా ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం నిర్వహించడం జరిగింది.జిల్లా పరిషత్ సమావేశ మందిరంలోనిర్వహించిన సర్వసభ్య సమావేశంలో వివిధ సమస్యలపై మంచాల మండల జడ్పిటిసి మర్రి నిత్య నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ మంచాల మండల పరిధిలోని అన్ని గ్రామాలలో ప్రభుత్వ పాఠశాలలో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని కోరారు.గత సంవత్సరం ఉపాధ్యాయుల కొరత వలన ఉత్తీర్ణత శాతం తగ్గిందన్నారు. మండల పరిధిలోని చీదేడు గ్రామంలో జేడీ లక్ష్మీనారాయణ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పాఠశాలను అన్ని వసతులతో అభివృద్ధి చేసిన ఉపాధ్యాయుల కొరత వలన విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. కావున వెంటనే ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలన్నారు.మండల పరిధిలోని ప్రభుత్వ వైద్యశాలలో (%ూఎజ%) అన్ని వసతులతో ప్రజలకు వైద్యం, మందులు అందుబాటులో ఉండాలని కోరారు. ముఖ్యంగా వర్షాకాలం సమీపిస్తున్నందున ముందస్తుగా తగు జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులు ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉండాలని తెలిపారు .మండల పరిధిలోని 965 మంది రైతులు పండించిన వరి ధాన్యం ప్రభుత్వం కొనుగోలు చేసి నేటికీ 200 మంది రైతులకు మాత్రమే డబ్బులు జమ చేసిందని మిగతా 765 మంది రైతులకు వెంటనే వారి ఖాతాలో డబ్బులు జమ చేయాలని కోరారు. సమయానికి డబ్బులు రాక రైతులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.

# బీజేవైఎం ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ



**శుభ తెలంగాణ :**మేరా భూత్ సబ్సే మజ్బూత్ కార్యక్రమం ముగింపు రోజు సందర్భంగా మంగళవారం బీజేవైఎం బాల్కొండ మండల శాఖ మండల అధ్యక్షుడు జక్కం శ్రీకాంత్ ఆధ్వర్యంలో బాల్కొండ పట్టణ కేంద్రంలో బైక్ ర్యాలీ నిర్వహించారు.బాల్కొండ అల్పాకాలిక విస్తరక్ ఈ కార్యక్రమ ఇంచార్జ్ తమిళనాడుకు చెందిన శివకుమార్ బాల్కొండలో బిజెపి జెండా ఎగరవేసి, బైక్ ర్యాలీని ప్రారంభించారు. ఈ ర్యాలీ బాల్కొండ పట్టణంలోని పురవీధులగుండా కొనసాగింది. ఈ బైక్ ర్యాలీ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు అంబటి నవీన్, బీజేవైఎం మండల ప్రధానకార్యదర్శి రామన్ శివ, కిషన్ మోర్చా జిల్లా కార్యవర్గ సభ్యులు తోట చిన్నయ్య, మండల ఉపాధ్యక్షులు కద్తల్ రాజేశ్వర్,కాసు బాలయ్య,బండారి భూమేశ్వర్, మండల కోశాధికారి నేరెళ్ల నవీన్, బిజెపి సీనియర్ నాయకులు వడ్ల రాజేశ్వర్,భూసం సత్యనారాయణ, రాజు గౌడ్, శివానంద్,ప్రవీణ్,వినోద్, రాకేష్, శ్రీనివాస్, గంగాధర్, నవీన్, లింగం,సత్యనారాయణ, బిజెపి నాయకులు బీజేవైఎం నాయకులు ,తదితరులు పాల్గొన్నారు.


# చదువుల కోసం ఆర్థిక సహాయం

**శుభ తెలంగాణ :**చింతపల్లి మండల కేంద్రానికి చెందిన నాగమణి కుటుంబానికి చదువుల కోసం పదివేల రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు వింజమూర్ గ్రామానికి చెందిన ముద్దం నరసింహ గౌడ్ ఆ కుటుంబం యొక్క చదువులకు ఖర్చు అయ్యే ఫీజును తెలుసుకొని పదివేల రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు



# కంగ్టి ఇంచార్జ్ సర్పంచ్ గా మచ్కూరి సుగుణ గంగాధర్





**శుభ తెలంగాణ :**సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గం మండల కేంద్రమైన కంగ్టి ఇంచార్జ్ సర్పంచ్ గా మచ్కూరి సుగుణ గంగాధర్ ను నియమిస్తూ జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు.ప్రస్తుతం ఉన్న ఇంచార్జి సర్పంచ్ కాడే నర్సమ్మ ను హైకోర్టు ఉత్తర్వులు ప్రకారం బాధ్యతలనుంచి తొలగిస్తూ ఉత్తర్వులలో పేర్కొన్నారు.ఈ మేరకు మంగళవారం ఇంచార్జ్ సర్పంచ్ గా మచ్కూరి సుగుణ బాధ్యతలు స్వీకరించారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సుభాష్,గ్రామ వార్డ్ సభ్యులు పాల్గొన్నారు.

# ఘనంగా దొడ్డి కొమురయ్య జయంతి

**ఇబ్రహీంపట్నం శుభ తెలంగాణ :**తెలంగాణ రైతాంగ పోరాట తొలి అమరుడు, తెలంగాణ ఉద్యమ పోరాటానికి మొదటి అడుగు దొడ్డి కొమరయ్య జయంతి తుర్కయాంజల్ లో మున్సిపల్ అధ్యక్షులు వద్దిగాళ్ల బాబు ప్రధాన కార్యదర్శి పట్నం రమేష్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అసెంబ్లీ అధ్యక్షుడు గ్యార మల్లేష్ హాజరై నివాళు లర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. 20 ఏండ్ల వయసులోనే దేశముఖ్ రెడ్లు, నైజాం సర్కార్, దొరల నియంత పాలనకు వ్యతిరేకంగా, భూమి కోసం, వనరుల మీద హక్కుల కోసం పోరాడి వారి తూటాలకు బలైన తొలి తెలంగాణ అమరుడు.వారి మరణం తరువాతనే ప్రజలు వివిధ సంఘాలు గా ఏర్పడి, సంఘటితమై ఉద్యమాన్ని ఉధృతం చేశారు అన్నారు. కొమురయ్య ఆశయాలను నెరవేర్చకుండా వారి త్యాగాన్ని హేళన చేసింది ఈ కేసీఆర్ ప్రభుత్వం అని విమర్శించారు.

ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కార్యదర్శి యంజాల ప్రహ్లాద్, అబ్దుల్లాపూర్ మెట్ మండల కార్యదర్శి చిత్రం కృష్ణ,నాయకులు బంగారు మైసయ్య పాల్గొన్నారు.

# పల్లె పల్లెకు బీఎస్పీ, ప్రగతి భవన్ కు ఆర్ ఎస్ పి యాత్రను విజయవంతం చెయ్యండి...

బిఎస్పి దేవరకొండ నియోజకవర్గం ఇంచార్జి ఎర్ర కృష్ణ జాంభవ్..

**దేవరకొండ, జులై 4, (శుభ తెలంగాణ)**బిఎస్పి నియోజకవర్గం కమిటీ ఆధ్వర్యంలో స్థానిక కార్యాలయం లో ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశాన్ని ఉద్దేశించి దేవరకొండ నియోజకవర్గం ఇంచార్జి ఎర్ర కృష్ణ జాంభవ్ మాట్లాడుతూ దేవరకొండ నియోజకవర్గం వ్యాప్తంగా రాబోయే రెండు నెలలు నియోజకవర్గం ప్రజలకు భరోసా కల్పించడానికి, మహనీయుల త్యాగాలని వివరించడానికి బిఎస్పి రాష్ట్ర అధ్యక్షులు డా. ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ త్యాగాన్ని, వివరించడానికి పల్లె పల్లెకు బిఎస్పి ప్రగతి భవన్ కు ఆర్ఎస్పి యాత్రను విజయవంతం చెయ్యాలని కోరారు.ఈ యాత్ర నేల చివరి వారంలో ప్రారంభమై దాదాపు రెండు నెలలు యాత్ర కొనసాగుతుంది అని తెలిపారు.ఈ యాత్ర నియోజకవర్గం మొత్తం కొనసాగుతుంది అని అన్ని వర్గాల, కులాల ప్రజల సమస్య లు తెలుసుకుంటూ ప్రజలను చైతన్యం చేసి వచ్చే ఎన్నికల్లో బిఎస్పి గెలుపే లక్ష్యంగా పని చేసి ఆర్ఎస్పి ని ముఖ్యమంత్రి అయ్యేంత వరకు పోరాటం చేస్తామని తెలిపారు.తెలంగాణ రాష్ట్రంలో ఉన్న బహుజనులకు అధికారమే లక్ష్యంగా ఈ యాత్ర కొనసాగుతుంది అని ఈ సందర్భంగా తెలిపారు.ఈ కార్యక్రమంలో సలహాదారు డా. రాజారావు, నియోజకవర్గం మహిళా కన్వీనర్లు లలిత,సహాని, నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి ప్రకాష్ స్వేరో, దేవరకొండ మండల అధ్యక్షులు గొట్టే శ్రీరాములు, కొండ మల్లేపల్లి మండల అధ్యక్షులు కూర శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



# రైతులకు విత్తనాలు పంపిణి చేసిన ఏఈఓ వెంకటేశం



**శుభ తెలంగాణ :**రైతులకు ప్రభుత్వం పంపిణీ చేస్తున్న సబ్సిడీ విత్తనాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఏఈఓ వెంకటేశం సూచించారు. జాతీయ ఆహార భద్రత మిషన్ లో భాగంగా వచ్చినటువంటి మినికిట్స్ మినుములు (%+దీ+%-1),కందులు(%ూ=+%-176) రకాల విత్తనాలను కంగ్టి మండల పరిధిలోని రాంతిర్త్ క్లస్టర్ లో మంగళవారం రైతులకు పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఏ ఈ ఓ వెంకటేశం మాట్లాడుతూ, రైతులు తొందరగపడి విత్తనాలు నాటుకోవద్దని, మండలం వర్షలు చాలా తక్కువ పడ్డాయాని, కొన్ని రోజులు అధికంగా వర్ష్యాలు కురిసే అవకాశం ఉందని, విత్తనాలు నాటుకోవచ్చని రైతులకు సూచనలు ఇచ్చారు సబ్సిడీ విత్తనాలు వ్యవసాయం సాగు చేస్తున్న అర్హులైన ప్రతి ఒక్క రైతుకు ఈ సబ్సిడీ విత్తనాలను అందజేయడం జరుగుతుందని చెప్పారు.ఈ కార్యక్రమంలో , ఎఈవో వెంకటేశం రైతులు పాల్గొన్నారు.

# బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో అల్లూరి జయంతి



**శుభ తెలంగాణ :**చింతపల్లి మండల కేంద్రంలోని బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో అల్లూరి సీతారామ జయంతి ఘనంగా నిర్వహించారు స్వాతంత్ర్యం కోసం ప్రాణాలర్పించిన వారిని మరువకండి వాళ్ళు ప్రాణాలు ఇవ్వకుంటే మనకు ప్రజా ప్రభుత్వాలు ఉండక పోయేది బ్రిటిష్ పాలకుల ఆకృత్యాలకు వ్యతిరేకంగా పోరాడిన విప్లవ యోధుడు విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు ఎవడురా నా భరత భూమిని కట్నమాడిగిన దుండగుడు ఈ కార్యక్రమంలో బజరంగ్దళ్ మండల సంయోజక్ సోమరాజు ప్రదీప్, కుక్కుడపు డపురామకృష్ణ, వేన్నం శేఖర్, మోర వెంకటరమణ, శ్రీనివాస్ యాదవ్, కడారీ సతీష్ యాదవ్, గజ్జె అభినవ్, కుందేళ్ళ శ్రీశైలం, కొప్పుల నరేష్, సైదులు, కోటేష్, రాజు, శ్రీనాథ్, అజయ్, రామకృష్ణ, రమేష్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# కేంద్రీయ విద్యాలయం (కేవీ ఎస్) విద్యార్థిని ఆస్పత్రిలో పరామర్శించిన జహీరాబాద్ అసెంబ్లీ ఇన్చార్జ్ సిద్ధూ రావణ్...

**జహీరాబాద్, జులై 4,(శుభ తెలంగాణ)**జహీరాబాద్ నియోజకవర్గం లోని ఝురాసంగం మండలానికి చెందిన జస్వంత్ తండ్రి మోహన్ అనే విద్యార్థి పాఠశాలలోని ప్రహరి గోడ మీద పడి కాలు విరగడం జరిగింది. సంగారెడ్డి లోని ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లి వైద్యం చేయించి పరామర్శించడం జరిగింది.సిద్దు రావణ్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయుల నిర్లక్ష్యం వలన పాఠశాల గదుల గోడలను పరిశీలించకపోవడం వలన రిపేర్ చేయకపోవడం వలన వర్షాలకు తడిసిన గోడలు విద్యార్థుల పైన కూలేటటువంటి పరిస్థితిని గమనించకపోవడం వలన ఈ దుర్ఘటన జరిగింది కావున ప్రభుత్వం ఇకనైనా మేలుకొని ప్రభుత్వ పాఠశాలలకు పక్కా భవనాలు నిర్మించాలి అందులో టాయిలెట్లు పక్కాగా నిర్మించాలని పాఠశాలలకు కేటాయించిన బడ్జెట్ను వెంటనే విడుదల చేసి సకాలంలో అన్ని సౌకర్యాలు సమకూర్చే అంతవరకు ఊరుకునేది లేదని సిద్ధూ రావణ్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు లేని పక్షంలో ఉంటాయని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బీఎస్పీ, నాయకులు సీనియర్ నాయకులు బాబురావు, అరుణ్ యాదగిరి జైపాల్ నర్సింలు, తదితరులు పాల్గొన్నారు.



